RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 40 పేజీలు: 04 శుక్రవారం 25 జులై 2025

# టవర్స్ లేకున్నా

## ఎక్కడి నుంచైనా సిగ్నల్స్

మన సాక్షి గొంతుక డెస్క్ టెక్నాలజీ శాస్త్రవేత్త మరియు బిలియనీర్ ఎలాన్ మస్క్ తన శాటిలైట్ ఇంటర్నెట్ ప్రాజెక్ట్ 'స్టార్లింక్' ద్వారా ప్రపంచ టెలికమ్యూనికేషన్ రంగంలో మరో విప్లవానికి నాంది పలికారు.మస్క్ చెప్పిన విషయాల ప్రకారం, భూమి చుట్టూ తిరుగుతున్న స్టార్లింక్ శాటిలైట్ల సాయంతో, మొబైల్ ఫోన్లు టవర్ల అవసరం లేకుండానే నెట్‌వర్క్ సిగ్నల్స్‌ను అందుకుంటాయి. అంటే, అటవీ ప్రాంతాలు, పర్వత ప్రాంతాలు, సముద్రతీరాలు, ఎలాంటి సెల్ టవర్ సౌకర్యం లేని ప్రాంతాల్లోనూ మొబైల్ ద్వారా కమ్యూనికేషన్ జరగడం సాధ్యమవుతుంది. ఇది అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు గొప్ప సహాయంగా నిలవనుంది.




## నేడు తెలంగాణ కేబినెట్ భేటీ

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ కేబినెట్ భేటీ శుక్రవారం జరగనుంది. సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో కులగణన, గోశాల పాలసీ, జూనియర్ కళాశాలల పోస్టుల మంజూరు సహా పలు అంశాలపై చర్చించనున్నారు.



# ఫైనల్‌కు హంపి..

## టైటిల్ ఇక భారత గ్రాండ్‌మాస్టర్‌దే



మన సాక్షి గొంతుక డెస్క్ మహిళల ఫిడే వరల్డ్ కప్‌ను తొలిసారిగా భారత గ్రాండ్‌మాస్టర్ సొంతం కావడం లాంఛనమే. భారత గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్‌లలో ఒకరు విజేతగా నిలబోతున్నారు.జార్జియాలో జరుగుతున్న టోర్నీలో ఇప్పటికే దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్‌కు చేరుకుంది. తాజాగా కోనేరు హంపి కూడా ఫైనల్‌లో అడుగుపెట్టింది. గురువారం ముగిసిన సెమీస్‌లో హంపి 5-3తేడాతో చైనాకు చెందిన లీ టింగ్జీపై విజయం సాధించింది. 8 గేములపాటు ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో చివరికి హంపినే విజయం వరించింది.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగాయి. తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి రాష్ట్రం నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.తన పుట్టిన రోజు సందర్భంగా తన తండ్రి, పార్టీ అధినేత, కేసీఆర్ నుంచి కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. తన భార్య శైలిమ, పుత్రుడు హిమాన్షుతో కలిసి ఎర్రవెల్లి నివాసానికి వెళ్లారు. తన తల్లిదండ్రులను కలిసి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను ఆలింగనం చేసుకొని కేసీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.






# ఐటీఆర్ ఫైలింగ్ గడువు పెంపు

మన సాక్షి గొంతుక డెస్క్ 2024-25 ఐటీఆర్ ఫైలింగ్ గడువును ప్రభుత్వం 2025 సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది. ఆలస్యం చేస్తే భారీ జరిమానా తప్పదు. సెప్టెంబర్ 15 తర్వాత ఐటీఆర్ సమర్పించినవారిలో ఏడాది ఆదాయం రూ.5 లక్షలకుపైగా ఉంటే రూ.5,000 జరిమానా విధించనున్నారు.



# రేవంత్ సర్కార్‌పై రాహుల్ ప్రశంసలు

మన సాక్షి గొంతుక డెస్క్ కులగణన నిర్వహించడం అంత తేలికైన విషయం కాదన్నారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ నేతలు అంచనాలకు మించి రాణించారని, విజయవంతంగా సర్వే చేపట్టారని కొనియాడారు.కులగణనపై న్యూఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజెంటేషన్ కార్యక్రమంలో రాహుల్ మాట్లాడారు. తెలంగాణలో చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని కొనియాడారు. ఇది మార్గదర్శిగా నిలుస్తుందన్నారు రాహుల్. రిజర్వేషన్లపై 50శాతం పరిమితిని ఎత్తివేయాల్సిన అవసరం ఉందని చెప్పారు రాహుల్. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన అవసరం ఉందని రాహుల్ నొక్కి చెప్పారు.



# హైడ్రా-జీహెచ్ఎంసీ జాయింట్ ఆపరేషన్

మన సాక్షి గొంతుక డెస్క్ హైడ్రా-జీహెచ్ఎంసీ పరస్పర సహకారంతో పని చేస్తే వర్షాకాలం ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడగలమని హైడ్రా %-% జీహెచ్ ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్ , కర్ణన్ అభిప్రాయ పడ్డారు.సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం క్షేత్ర స్థాయిలో ఎదురౌతున్న సమస్యలు.. వాటి పరిష్కారంలో ఇబ్బందులపై ఇరువురు కమిషనర్లు గురువారం జీహెచ్ ఎంసీ కార్యాలయంలో చర్చించారు. వర్షం పడినప్పుడు రహదారులను, నివాస ప్రాంతాలను వరద ముంచెత్తకుండా.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇరు శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జలమండలి సహకారం కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# దోస్త్ స్పాట్ అడ్మిషన్ షెడ్యూల్ విడుదల

మన సాక్షి గొంతుక డెస్క్ దోస్త్ స్పెషల్ ఫేజ్, స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి ఈ నెల 25 నుంచి 31 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు దోస్త్ కన్వీనర్ టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ.వి. బాలకిష్ట రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం దీనికి సంబందిన షెడ్యూల్ ను గురువారం ప్రకటించారు. అన్ని ప్రైవేట్ అన్ఎయిడెడ్ కాలేజీలలో, ప్రైవేట్ ఎయిడెడ్ కాలేజీలలోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి ఆగస్టు 11 నుండి 12 వరకు అవకాశం కల్పించారు.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## అభివృద్ధి పనులను పరిశీలించిన శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్

మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని//ఇతర ప్రాంతాల నుండి లక్ష్మీ నగర్ ప్రాంతానికి వచ్చి షాపింగ్ చేసే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తా ఎమ్మెల్యే ఏం ఎస్ రాజ్ ఠాగూర్ అభివృద్ధి చేయడమే నా ధ్యేయం ఎం ఎస్ రాజ్ ఠాకూర్ , గోదావరిఖని లక్ష్మీనగర్ కాలనీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించారు. కాలినడకన ప్రజల మధ్య తిరుగుతూ, వివిధ ప్రాంతాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆయన్ను స్థానిక ప్రజలు హర్షాతిరేకాలతో స్వాగతించగా, పలు సమస్యలు మరియు అభ్యర్థనలతో కూడిన వినతిపత్రాలు అందించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"ప్రజల అవసరాలపై దృష్టి సారించడం, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోపం లేకుండా చూడటం మా ప్రభుత్వ ప్రధాన బాధ్యత. లక్ష్మీనగర్‌లో జరుగుతున్న రోడ్ల విస్తరణ, డ్రెయినేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల మరమ్మత్తులు, నీటి సరఫరా మెరుగుదలపై అధికారులను నిర్దేశించాం. ఇప్పటికే కొంత భాగంలో పనులు ప్రారంభమయ్యాయి. మిగతా పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.ఎమ్మెల్యే కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, అధికారులు కలసి పర్యటనలో భాగస్వాములయ్యారు. ప్రజల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే మరోసారి హామీ ఇచ్చారు



## బోనం ఎత్తిన ఎమ్మెల్యే

మన//సాక్షి//గొంతుక//గోదావరిఖని//గోదావరిఖని: ఆషాడ మాసం చివరి రోజు పురస్కరించుకొని స్థానిక 42వ డివిజన్ మేదరి బస్తి నుండి బోటిక్ స్వప్న ఆధ్వర్యంలో భవాని శీను బోనం ఎత్తగా శివసత్తుల ఆటపాటలతో పోతురాజుల విన్యాసాలతో ఘనంగా బోనం కార్యక్రమం జరిగింది. 42 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో డివిజన్ మహిళలు అమ్మవారికి బోనం సమర్పించడానికి భారీగా తరలి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ గారు పాల్గొని అమ్మవారి బోనం ఎత్తుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గ ప్రాంత ప్రజలు అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని రామగుండం ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని ఇక్కడ యువత అన్ని రంగాలలో ముందుండాలని మహిళలు అమ్మవారి ఆశీస్సులతో అన్ని రంగాలలో ప్రాధాన్యత కలిగి ఉండాలని ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే గారు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తఫా, సామమూర్తి మరియు డివిజన్ అధ్యక్షులు ఆడేపు దశరథం మరియు స్థానిక వ్యాపారస్తులు అధిక సంఖ్యలో డివిజన్ మహిళలు బోనం ఎత్తుకొని ఈ కార్యక్రమానికి తరలివచ్చారు మహిళలు మీనాక్షి పద్మ వాసవి అంజలి రాజేశ్వరి స్రవంతి ఐశ్వర్య అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## గూడూరు గ్రామంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలిపి "గిఫ్ట్ ఏ స్మైల్" లో భాగంగా తల్లి బిడ్డలకు కేసీఆర్ కిట్లను అందించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్. బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు పుల్లూరి సంతోష్. కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ .యూత్ ఉపాధ్యక్షులు పొందుర్తి పవన్ కళ్యాణ్. కేటీఆర్ సేన మండల సంయుక్త కార్యదర్శి కోడూరి మనీష్. కేటీఆర్ సేన గ్రామ ఉపాధ్యక్షులు చెరుకు మహేష్. బి ఆర్ ఎస్ నాయకులు కాసులువదా శ్రీనివాస్. వసంత్ చెక్కపెల్లి ఆంజనేయులు .చెరుకు సతీష్. జాంపెల్లి నితిన్ చెక్కపెల్లి హరీష్.పార్టీ కుటుంబ సభ్యులు మహిళా నాయకురాళ్లు శుభాకాంక్షలు తెలిపారు

## మాజీ సెల్పీ నేత కుందురు జానారెడ్డి మరియు ఎమ్మెల్యే కుందురు జైవిర్ రెడ్డి ని సత్కారించి మాల మహానాడు సంఘం



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంనాగార్జున సాగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ని మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు జై వీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో



సత్కరించి నా మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు మరియు రాష్ట్ర కార్యదర్శులు జంగాల బిక్షం సామ వెంకట్రావు గారు శాలెం రాజు మరియు మాల మహానాడు మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నాగమణి జిల్లా ఉపాధ్యక్షురాలు రాయల మౌనిక నాగార్జునసాగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రువ్వ వెంకటేశ్వర్లు నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జంగాల శ్రీనివాస్ మరియు పెద్దవూరమండల అధ్యక్షులు మద్దూరి శ్రీనివాస్ మరియు నిడమనూరు మండల ఉపాధ్యక్షులు నాగటి సృజన్ మరియు క్రాంతి శ్రీనివాస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు





మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంతిరుమలగిరి సాగర్ మండలం జనం మెచ్చిన నాయకుడు తారక రాముడుమండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ జనం మెచ్చిన నాయకుడు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ పేదల హక్కుల కొరకు ప్రజా పోరాటాలు చేస్తూ జనహితమే తనహిత మని పనిచేసే ప్రజా నాయకుడు కేటీఆర్ అని తెలంగాణ రాష్ట్రమే కాకుండా యావత్ భారతావని కి భవిష్యత్తు తరాల నాయకుడు కేటీఆర్ ని ఆయన సేవలు రాష్ట్ర అభివృద్ధికే కాదు దేశ అభివృద్ధికి అవసరమని కొనియాడారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ బిక్ష నాయక్ మండల వైస్ ప్రెసిడెంట్ చవ్వా నాసర్ రెడ్డి మండల బీసీ సెల్అధ్యక్షుడు మేకపోతుల కార్తీక్ సీనియర్ నాయకులు శాగం కోటిరెడ్డి మాజీ సర్పంచ్ సలహాదారులు వీరబోయిన మల్లికార్జున్ రమావత్ బానూ రాథోడ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలేపల్లి సత్యం మాజీ ఉప సర్పంచ్ లింగాల మొగులయ్య కోమల బుచ్చిబాబు నర్సింగ్ వెంకటేశం జూపల్లి గోపి పాతనబోయిన వనమాలు వల్లపు ఎల్లయ్య అనుముల జీవన్ దండెం శ్రీను చెన్నేబోయిన లక్ష్మయ్య జటావత్ ఆకాష్ బిచ్చు నాయక్ అనుములకాశయ్య కోనేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: క్యాతన్ పల్లి, జూలై 24. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోని ప్రజలకు వర్షాకాలం దృష్ట్యా అపార్ట్మెంట్, కమర్షల్ బిల్డింగ్స్, సెల్లార్స్, లోతట్టు ప్రాంతములో ఉన్న ఇంటి యజమానులు అందరూ వెంటనే మీ సెల్లార్లో లో ఉన్న కరెంట్ మీటర్లు, వైర్లు ఏమైనా ఉన్నచో గ్రౌండ్ ఫ్లోర్ లేదా ఫస్ట్ ఫ్లోర్ లోకి మార్చుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి.రాజు ఒక ప్రకటనలో కోరారు. అలాగే ముందస్తు జాగ్రత నిమిత్తం మీరు ఒక్క వాటర్ మోటార్ ను అందుబాటు లో ఉంచుకోని సెల్లార్ లో నీరు నిండిన చో వాటర్ మోటార్ తో నీటిని బయటకు పంపుకోవాలని (భవణమునకు సెల్లార్ ఉన్నవారు). అలాగే శిథిలావస్థలో ఉన్న ఇంటి యజమానులు సురక్షితమైన ప్రదేశమునకు వెళ్లాలని సూచించారు. వర్షాలు పడుతున్న సమయములో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదని కోరారు. అలాగే క్యాతన్ పల్లి పట్టణ పరిధిలో గల ప్రజల సౌకర్యము మేరకు ప్రతి రోజు 24 గంటలు అందుబాటులో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణములోని వివిధ మాంసము, చికెన్, చేపల విక్రయ షాపుల యజమానులందరు తమ తమ దుకాణముల యందు గల మాంసము, చికెన్, చేపలు పై ఈగలు/ దోమలు వాలడము వలన అంటువ్యాధులు వచ్చే అవకాశము ఉన్నందున మాంసము చికెన్, చేపలు పై ఈగలు/ దోమలు వాలకుండా వాటిపై దోమ తెరలు వాడాలని, దుకాణము నందు పరిశుభ్రత పాటించాలని ప్రతి రోజు సాయంత్రం ఫినాయల్ లేదా డేటాల్ తో షాపులు శుభ్రపరుచాలన్నారు.



## పిల్లి రాములు పార్టివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాని పరామర్శించిన మలిదశ ఉద్యమకారులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ స్థానిక 4 వ వార్డు షిరిడి సాయి నగర్ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పిల్లి వెంకట్ తండ్రిగారు అయిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పిల్లి రాములు స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూ కీర్తిశేషులు పిల్లి రాములు పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు గంగాభవాని- వర్ర వెంకటరెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, షేక్ హుస్సేన్ మరియు మారుపాక మల్లికార్జున్ గౌడ్

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణి



మన సాక్షి గొంతుక ప్రతినిధి దండేపల్లి, జూలై 24. రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దండేపల్లి మండలం తాళ్లపెట్,పాత మామిడిపల్లి, ద్వారకా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ, తరగతి విద్యార్థులకు బీజేపీ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ రఘునాథ్ వెరబెల్లి స్కూల్ కిట్లు అందించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.... ఉన్నత విద్యా తోనే ఉజ్వల భవిషత్తు ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిలకు దీటుగా రాణించాలని విద్యార్థులకు సూచించారు.తమ ఫౌండేషన్ ద్వారా నిరంతరం సేవ కార్యక్రమాలు కొనసాగిస్తామని అయన తెలిపారు.





## గాంధారి మైసమ్మ ఆలయంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 24.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు చెన్నూర్ బి ఆర్ఎస్ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆధ్వర్యంలో బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ ఆలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. గురువారం డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ.... కేటీఆర్ ప్రజల మనిషని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పోరాడే నాయకుడు కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధత పాలన పై నిరంతరం ప్రశ్నించే నాయకుడు కేటీఆర్ అన్నారు. ప్రజా గొంతుకను వినిపించడానికి కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పారుపల్లి తిరుపతి, అలుగుల శ్రీలత సత్యం, మాజీ ఎంపీటీసీ గురువయ్య,యువ నాయకులు నస్పూరి శివ, దేవిసాయికృష్ణ,దినేష్,మణి,లలిత, సందీప్,రవి,పవన్, నరేష్,రవి, వరుణ్,రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 25
జులై 2025

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక/మల్యాల (నేరెళ్ళ శ్రీనివాస్ )బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మల్యాల లో ఘనంగా నిర్వహించిన నాయకులు. ఈ కార్యక్రమనికి మండలము లోని పలు గ్రామాల నుండి కేటీఆర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచి టపాసుల పేల్చి జన్మదిన వేడుకలు జరుపున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ మాట్లాడుతూ కేటీఆర్ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజల్ని కాపాడే క్రమంలో కొండగట్టు అంజన్న భగవంతుడు వారికి అన్ని సందర్భాల్లో మనోధైర్యాన్ని, ఆశీస్సులు అందించి ముందుకు నడిపించాలని, రాబోయే రోజుల్లో మళ్ళీ తెలంగాణకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణను మరింత అభివృద్ధి చెయ్యాలన్నారు. సీనియర్ నాయకులు అడువల సురేష్ మాట్లాడుతూ ఎలాగైతే తెలంగాణ ఉద్యమ సమయం నుండి నేటి వరకు వారి వెంట ఉన్నామో, భవిష్యత్తులో కూడా వారి వెంటే ఉంటామని, అన్ని సందర్భాల్లో మా వెంటే ఉంటూ మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కేటీఆర్ కి ఇతర నాయకులందరికి కృత్జతలు తెలిపారు.బిఆర్ఎస్ మ హిళా నాయకురాలు తైదాల శ్రీలత మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అధికారంలో ఉన్న,లేకున్నా క్రియాశీలక కార్యకర్తలుగా పార్టీకి ఎల్లపుడూ అండగా ఉంటూ కేటీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ రాబోయే రోజుల్లో పార్టీ పిలుపిచ్చిన అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ మధుసూదనారావు, మండల కో అప్షన్ అజారుద్దీన్, మాజీ సర్పంచ్ లు ఎడిపెల్లి అశోక్ గడ్డం మల్లారెడ్డి, రౌత్ రవి, మాజీ ఎంపీటీసీ దేవరాజాం మాజీ ఎంపీపీ శ్రీలత, మాజీ సింగిల్ విండో చైర్మన్ అడువల సురేష్, సంఘ సత్తన్న, రాజేశం, దొంతరపు శేఖర్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, స్వామి గౌడ, పోచమ్మల ప్రవీణ్, కొంక నర్సయ్య,బాలే సంజీవ్, మిట్టపల్లి దశరథం టి రాజేందర్, కోరుట్ల రవీందర్, రియాజ్, అనిల్ రెడ్డి, అమీర్ సబ్, సత్య రెడ్డి, మిల్కురి మల్లారెడ్డి, గుర్రం మల్లేశం, పంజాల శ్రీనివాస్, దూడ సురేష్, జేఎస్ గౌడ్, చంద్రయ్య, శ్రీనివాస్, నగేష్, తిరుపతి గౌడ్, రమేష్, పోచంపెల్లి రాజమల్లు, గుడిసె రవి, కాంతయ్య, అన్నపు తిరుపతి, త్రినాథ్, చందు, అరుణ్, సుద్దాల నర్సయ్య, మండల తాజా మాజీ ప్రతినిధులు గ్రామశాఖ అధ్యక్షుడు లు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి మ్యాచింగ్ గ్రాంట్ అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, జులై 24.మందమర్రి ఏరియాలోని కే.కే%-%5 గని లో కోల్ కట్టర్ గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మోకనపల్లి లక్ష్మణ్ సతీమణి సరితకు15 లక్షల 80 వేల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కును గురువారం కే.కే%-%5 గని పై నిర్వహించిన కార్యక్రమంలో కే.కే గ్రూప్ ఏజెంట్ డి.రాంబాబు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మృతునికి సంస్థ నుండి ఏడు లక్షల 50 వేల రూపాయలు అదేవిధంగా ఉద్యోగుల నుండి సేకరించిన ఏడు లక్షల 87 వేల రూపాయలు కలిపి మొత్తంగా 15 లక్షల 87 వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. దీనిలో సంస్థ కు సంబంధించి నటువంటి ఏడు లక్షల 50 వేల రూపాయలను ఫిక్స్డ్ డిపాజిట్ పత్రం గా అందజేశామని పేర్కొన్నారు. డబ్బులను జాతీయ బ్యాంకు లో పొదుపు చేసుకుని కుటుంబ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ శంభూనాథ్ పాండే, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారి ఏ.రవళి, పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు గుంత.... ప్రయాణానికి చింత

### ప్రమాదకరంగా ముత్యంపేట-కొండగట్టు రోడ్డు



మన సాక్షి గొంతుక/మల్యాల,(నేరెళ్ళ శ్రీనివాస్ )మల్యాల మండలం ముత్యంపేట-కొండగట్టు కు వెళ్లే దారి నిత్యం రద్దీ ఉంటుంది. వరద కాలువ దగ్గర రోడ్డు గుంతలు పడి పూర్తిగా చెడిపోయింది.రోడ్డు ఇరు వైపులా చెడిపోవడం తో ముత్యంపేట నుండి కొండగట్టు వెళ్లే మార్గంలో రోడ్డు పై లోతైనా గుంతలు పడటం వల్ల వాహనాదారులతో, ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎప్పుడు ఎం జరుగుతుందో అని భయపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

## గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు, ఐపీఎస్



మన సాక్షి గొంతుక/గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 24 జిల్లా ఎస్పీ శ్రీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్ గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక%శీ%గా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ టీవీ కెమెరాల పనితీరుని పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను , రికార్డ్ లను మరియు సిబ్బంది నిర్వహిస్తున్న విదులను పరిశీలించారు. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. ముఖ్యంగా రాత్రిపూట పోలీస్ విధులను పటిష్టం చేయాలని, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ మరియు బీట్ డ్యూటీలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో సిబ్బంది గౌరవంగా మెలగాలని, వచ్చినా ఫిర్యాదు పై తక్షణమే విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్సై కి సూచించారు.పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రత మరియు 5ఎస్ (5%వా%) సూత్రాలను పాటించాల్సిన ఆవశ్యకతను చెప్పి, స్టేషన్ ఆవరణంలో మొక్కలను నాటి పచ్చదనం పెంచాలని సూచించారు.ఎస్పి గారి వెంట, గద్వాల్ సీఐ టి. శ్రీనివాస్, టౌన్ ఎస్సై కళ్యాణ్ రావ్ ఉన్నారు.

## మీడియా వాస్తవాలను వెలువరించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మంచిర్యాల,జూలై 24.ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛను సద్వినియోగపరచుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా వాస్తవాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయ రంగానికి ప్రత్యేక స్థానం ఉందని, అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయడం ద్వారా ప్రజలందరికీ తెలిపి పథకాల ఫలాలు పొందే విధంగా చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ మారుమూల గ్రామాల నుండి అభివృద్ధి చెందిన పట్టణాల వరకు తమ పరిధిలో జరుగుతున్న అన్యాయాలను, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించడంలో పాత్రికేయులు తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని తెలిపారు. మీడియా ద్వారా ప్రపంచానికి తెలియని ఎన్నో వాస్తవాలు బయటపడ్డాయని, ఎంతో మంది బాధితులకు అవసరమైన సహాయం, న్యాయం అందాయని తెలిపారు. కానీ, జిల్లాలో కొంతమంది పాత్రికేయులు అవాస్తవ వార్త కథనాలను ప్రచురిస్తూ వ్యాపార, వాణిజ్య సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చిందని తెలిపారు. పాత్రికేయులు తాము ప్రచురించే విషయాలపై పూర్తి నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొంతమంది నకిలీ జర్నలిస్టుల కారణంగా అసలైన జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇలాంటి అవాస్తవాలను ప్రచురిస్తూ, బెదిరింపులకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాల్సిందే

### కేంద్రం నిర్లక్ష్య వైఖరి విడాలి



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతిరోజు జూలై 24 విజయ భాస్కర్ జోగులాంబ మల్దకల్ పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టి తీరాల్సిందేనని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల అసెంబ్లీ అధ్యక్షుడు బండారి ఎస్ రాజు డిమాండ్ చేశారు. దేశంలో 3 శాతం ఉన్న సామజిక వర్గానికి 10శాతం రిజర్వేషన్ లను రాత్రికి రాత్రే రిజర్వేషన్ బిల్లు అమలు అయ్యేటట్లు చేసిన ప్రధాని మోడీకి.. 60 శాతం ఉన్న బీసీ లకు రిజర్వేషన్ లను అమలు చేయడానికి ఏ చట్టం, శాసనం అడ్డంగా మారిందే దేశ ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంకు ఉందన్నారు. గురువారం మల్దకల్ మండల కేంద్రంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు.బీసీ రిజర్వేషన్ లపై కేంద్రం ప్రభుత్వంకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. దేశంలో 60శాతంకు పైగా ఉన్న బీసీలు చట్ట సభల్లోకి వెళ్ళవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగం అమలు తరువాత బహుజన్ సమాజ్ పార్టీ చేసిన ఉద్యమంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం 25శాతం రిజర్వేషన్ లను బీసీలకు ఇచ్చిందన్నారు.అది కూడా కేవల విద్య, ఉద్యోగాలలో మాత్రమే రిజర్వేషన్ లు అమలు అవుతున్నాయన్నారు. కానీ చట్ట సభలో రిజర్వేషన్ లు అమలు కావడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ కి ఏమాత్రం బీసీలపై చిత్తశుద్ధి ఉన్న ప్రస్తుతం జరిగే వర్షాకాల పార్లమెంట్ సమావేశాలాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు తీసుకరావాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లుపై నిర్లక్ష్య విడాలని ఆయన అన్నారు.ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్, వెంకటేష్ నాయక్ లున్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని,కేక్ కట్ చేసి,జన్మ దినం శుభాకాంక్షలు తెలిపిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



మనస్సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జులై 24 విజయ్ భాస్కర్ గద్వాల పట్టణంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యంగ్ డైనమిక్ లీడర్,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి,కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,మోనేష్,రాజా రెడ్డి,గంజిపేట రాజు,పటేల్ జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బీచుపల్లి,అంగడి బసవరాజ్,వెంకటేశ్వర రెడ్డి,వెంకటేష్ నాయుడు,సోమశేఖర్ రెడ్డి,ఎస్.రాము నాయుడు,చక్రిదర్ రెడ్డి,పచర్ల శ్రీనివాసులు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,రామకృష్ణ ముదిరాజు,శ్రీ రాములు,బాసు గోపాల్,మహదేవప్ప,వీరేష్ గౌడ్,ముని మౌర్య,కంగారు తిమ్మప్ప,నక్క రవి,అనిల్,లోకేష్,నరసింహులు,రాజు,రవి, మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణ బిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో యంగ్ అండ్ డైనమిక్ లీడర్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలుపార్టీ కార్యాలయంలో అట్టహాసంగా ఘనంగా జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు.ఈ జన్మ దిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు,అరిగే శ్రీనివాసరావు,వైవి అప్పారావు, సయ్యద్ ఇక్బాల్,ధీరావత్ మాధవి,భోగ్యం ఇందిర,బొగ్గుల భాస్కర్ రెడ్డి,బొగ్గుల వీరారెడ్డి, యన్నంశెట్టి వెంకట అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, చావా వేణు,కూన నరేందర్ రెడ్డి, కపిలవాయి జగన్ మోహన్ రావు, రేడపంగి ప్రసాద్,కటికల సత్యనారాయణరెడ్డి,పరిష శ్రీనివాసరావు,ఆళ్ల నాగబాబు, చీదిరాల రాంబాబు,డోకుపర్తి సత్యంబాబు,సూర్యదేవర శ్రీనివాసరావు,షేక్ ఖాదర్, నాగులవంచ రామారావు,లంకె మల్ల నాగేశ్వరావు,ఆరుద్ర కొండలరావు,దిల్,టినేష్,సర్వేష్, కోట కోటేశ్వరరావు,షేక్ మౌలాలి, చావ వేణు,కందుకూరి నాగబాబు, పల్లపాటి పల్లపాటి కోటేశ్వరరావు మేడిశెట్టి ఎర్ర నాగేశ్వరరావు, తిమోతి,వీరంశెట్టి సీతారామయ్య, లంకె మల్ల నాగేశ్వరరావు,వీరంశెట్టి కృష్ణారావు,బొల్లెపల్లి హనుమంతరావు,చిన్నంశెట్టి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచాలి

ఖిల్లా ఘన్పూర్ మండల్ జూలై 24 ( మన సాక్షి గొంతుక): ఇందిరా మహిళా క్యాంటీన్ వికలాంగులకు కేటాయించాలి.వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలని,




పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్లు వికలాంగులకు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు సెర్ప్ సీఈఓ ముట్టడి జరిగింది.జోరు వర్షంలో సైతం వికలాంగులు ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తముగా హాజరైన వికలాంగులు ధర్నా లో పాల్గొన్నారు.వికలాంగుల ధర్నాతో అధికారులు దిగివచ్చి, సెర్ప్ సీఈఓతో చర్చలు అరగంట పాటు చర్చలు జరిగాయి. సీఈఓ గారు ఇచ్చిన హామీతో ధర్నా విరమించడం జరిగింది. ఈ సందర్బంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ 4016 నుండి 6000 లకు వెంటనే పెంచాలని, పెంచిన పెన్షన్ 2024 జనవరి నుండే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న వికలాంగుల పెన్షన్ తో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్స్ మంజూరు చేయాలని, తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 20,000 ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారుపెన్షన్ పెంపు కోసం 2025 జూలై 5 నుండి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్స్, ఆర్డిఓ లకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. జూలై 17 నాడు 25 జిల్లాలో కలెక్టర్ కార్యాలయల ముందు జరిగిన ధర్నాల్లో వేలాది మంది వికలాంగులు పాల్గొన్న ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ప్రజాపాలన అంటున్న ముఖ్యమంత్రి పెన్షన్ పెంపు, పెండింగ్ పెన్షన్స్ మంజూరు కోసం లక్షలాది మంది వికలాంగులు కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ~స్తా చేసుకున్నారు. ఈ మధ్యకాలంలో ఎయిడ్స్ బాధితులకు మాత్రమే పెన్షన్స్ మంజూరు చేశారు. మిగతా పెన్షన్స్ మంజూరు చేయకపోవడం వలన లబ్ధిదారులు పెన్షన్ మంజూరు కోసం ఎదురుచూస్తున్నారు. వెంటనే పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ల కోసం నిధులు లేవని చెబుతున్న ముఖ్యమంత్రి కి అందాల పోటీల నిర్వహణ కోసం కోట్ల రూపాయలు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు చెప్పి వికలాంగులను మోసం చేయాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## గౌతమి నగర్ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దత్తతమాల హోమం

మన //సాక్షి //గొంతుక//గోదావరిఖని//శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరము ఆషాడ మాసం గ్రీస్మరుతో దక్షణాయణం. కృష్ణపక్షం. అమావాస్య తిథి గురువారం బృహస్పతి పూర్వ నక్షత్రం.సాయిబాబా ఆలయంలో ఈరోజు గురు దత్తాత్రేయ ఆలయ పూజారి.మోహన్ కృష్ణ శర్ ప్రత్యేకంగా హోమం నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానము మరియు కమిటీ అధ్యక్షులు మినిష్ నారాయణ టండన్ పోకల ఆంజనేయులు నిమ్మల ధర్మారెడ్డి గుమ్మడవెల్లి సురేష్ హోమంలో పాల్గొన్న భక్తులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి.పేరం రమేష్ బాబు దంపతులు బయ్యపు ప్రభంజన్ రెడ్డి దంపతులు.శ్రావణ్ కుమార్ అయితే శివకుమార్ సంతోష్ కుమార్దంపతులు తదిరులు పాల్గొన్నారు ఆలయ కమిటీ పేర్కొన్నారు

## డీలర్లు ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: ఆదిల్ పేట, జులై 24.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వ్యవసాయ శాఖ, రెవెన్యు శాఖ, పోలీస్ శాఖ వారి సంయుక్త తనిఖీలలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్, తహశీల్దార్ సతీష్, సబ్ ఇన్స్పెక్టర్ -2 శ్రీనివాస్ తో కలిసి మందమర్రి మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఆదిల్ పేట గ్రామంలోని మాలికా ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాలను, గోదాములను ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి, ఛత్రునాయక్ ఎరువుల డీలర్లకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా డీలర్లు ఎరువులను అధిక ధరలకు అమ్మినా అలాగే రైతులకు ఇతర ప్రాడక్టులను లింక్ చేసి అమ్మినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతీ ఎరువుల దుకాణము నందు స్టాకు నిలువలు, ధరల పట్టిక రైతులకు కనపడేలా తప్పనిసరిగా ప్రదర్శించవలెనన్నారు. వానాకాలం సీజన్ కు గాను రైతులకు కావలసినవి అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు.వ్యవసాయ సాగు కొరకు మాత్రమే యూరియా అమ్మాలని, పారిశ్రామిక ప్రయోజనాలకు అమ్మకూడదని హెచ్చరించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.... యూరియా ఇతర ఎరువుల లభ్యత గురించి , వాటి ధరల గురించి అడిగి రైతులకు ఇబ్బంది లేదని తెలుసుకున్నారు. రైతులు యూరియా ఎరువుల కొరకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వానాకాలం సీజన్ కు గాను సరిపడా స్టాకును జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు తెప్పించడం జరుగుతుందన్నారు. రైతులు అధిక మోతాదులో ఎరువులను వాడి పంట భూములను నిస్సారం చేయకూడదని అదే విధంగా రైతులు నానో యూరియా, నానో డీఎపీ ల పైన మొగ్గు చూపాలని సూచించారు. అదే విధంగా ప్రతీ పట్టాదారు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.తిరుపతి, మండల రెవెన్యు ఇన్స్పెక్టర్ గణపతి పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో ప్రజల చూపు బిజెపి వైపు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 24 హైదరాబాద్ చారగొండ మండల కేంద్రం సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షులు చెలమోని కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ రాబోయే ఎం పి టి సి, జెడ్ పి టి సి స్థానిక ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకం మన ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు మన పార్టీ పైనే ఉన్నాయి మనం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతున్నాం ప్రతి ఇంటికి వెళ్లి మన పార్టీ చేసిన అభివృద్ధి పనులను మనం రాబోయే రోజుల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను మనం చెప్పి మన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని ప్రజలకు మనము ఎప్పుడూ అందుబాటులో ఉంటే ప్రజలంతా మన వైపు చూస్తారు ఈ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడానికి మనం కృషి చేస్తే వారిలో ఒకరిగా కలిసిపోవాలి నిజాయితీ నిబద్ధతతో పని చేస్తేనే ప్రజల మద్దతు లభిస్తుంది మన గెలుపు మన పార్టీ గెలుపు మన ప్రాంత ప్రజల గెలుపు కావాలని మనమందరం అహర్నిశలు కష్టపడి మన ఐక్యత మన బలం మనం కష్టపడితే విజయం మనదే ప్రజలకు సేవ చేయడమే మన లక్ష్యం ఎన్నికల్లో మనం సత్తా చాటుదాం రానున్న రోజుల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో పెద్ద ఎతున విజయం సాధించి తీరుతామని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి మాజీ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్ నాయకులు రవి నాయక్ వేణుశర్మ ,హరిబాబు,కొండల్ వెంకటయ్య, శ్రీకాంత్, నోముల శంకర్ గౌడ్ నోముల లక్ష్మీనారాయణ గౌడ్ రామకృష్ణ గౌడ్ , శ్రీను, ఫుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివుడికి హఫీజ్ పేట్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో గురువారం అమావాస్య సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, హఫీజ్ పేట్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయి శ్వేత శ్రీ కిరణ్ దంపతులు వేద పండితుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ ను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చింత రేవులలో పోటెత్తిన భక్తులు



మనస్సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జులై 24 విజయ్ భాస్కర్ధరూర్ మండలం పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. ఆలయ అర్చకులు జోషి భీమసేన చారి ఆధ్వర్యంలో పవిత్ర కృష్ణా జలాలతో స్వామివారికి అభిషేకం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు శ్రీ ఆంజనేయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు

## బీసీ వర్గాల ప్రాధాన్యతే లక్ష్యం



షాద్‌నగర్, జూలై 24 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి కీలక అంశాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కూడా ఢిల్లీకి గురువారం బయలుదేరి వెళ్లారు.ఈ సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయం నుండి ఢిల్లీకి పయనమైన ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ, “బీసీ వర్గాల ప్రాధాన్యత, వాటికి రాజ్యాంగ పరిరక్షణ కల్పించాల్సిన అవసరం దృష్టిలో ఉంచుకుని పార్లమెంటులో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలనే లక్ష్యంతో ఈ పర్యటన జరుగుతోంది” అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములతో సమావేశమై బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నారని, రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలపై కేంద్ర ప్రభుత్వ సహకారం కోరనున్నట్లు శంకర్ వెల్లడించారు.అలాగే కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో సీఎం రేవంత్ భేటీ కావాలని, తెలంగాణలో బీసీలకు సముచిత న్యాయం జరిగేలా చట్టసవరణలు అవసరమని కేంద్రానికి అభ్యర్థన చేయనున్నట్లు తెలిపారు.ఈ పర్యటన రాష్ట్ర రాజకీయ పరిపక్వతను చాటడమే కాకుండా, బీసీ వర్గాలకు రాజ్యాంగపరమైన హక్కులు సాధించే దిశగా ముఖ్యమైన మలుపుగా మారుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిప్రాయపడ్డారు.

## హాలియాలో ఘనంగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలం హాలియా మున్సిపాలిటీ లోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు అనుముల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు మరియు హాలియా పట్టణ అధ్యక్షులు వద్దే సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది కేక్ కట్ చేసిన అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ గౌరవ సలహాదారులు సుందర్ రెడ్డి, కొత్తపల్లి మాజీ ఎంపిటిసి ఉర్లుగొండ వెంకటయ్య, మాజీ సర్పంచులు చెదిరబెల్లి రాములు ఎడవల్లి నాగరాజు మజ్జిగ వెంకట్రాం రెడ్డి చేగుండు కృష్ణ సురభి రాంబాబు పొదిలా శ్రీనివాస్ సైదాచారి బందులు సైదులు జానకిరాములు,రాంబాబు, వహాబ్ మహేష్ బాబు పిచ్చయ్య నరేష్ వెంకటేశ్వర్లు కృష్ణ శ్రీనివాస్ మరియు పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డు స్థాయిలో భజన బృందాలు..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 24 హైదరాబాద్ కరీంనగర్ లో కళాభారతి నిర్వహించినది ప్రపంచ రికార్డు కొరకు ఆధ్యాత్మిక భజన ప్రదర్శన నడి కూడా మండలం గ్రామం నార్లాపూర్ శివరామకృష్ణ భజన మండలి సభ్యులు కరీంనగర్ జిల్లా కళాభారతిలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ వారి పరివేక్షణలో ప్రపంచ రికార్డు కొరకు భజన ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమం ప్రవీణ్ సల్వ జి మ్యూజికల్ గ్రూప్ సల్వాజి ఈవెంట్స్ మరియు కళ రవళి ప్రదర్శన కల్చరల్ అసోసియేషన్ డాక్టర్ విష్ణు దాస్ గోపాలరావు ఆధ్వర్యంలో 10 గంటల నిర్వ రామ ప్రదర్శన ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణలో వివిధ జిల్లాల కలబృందాలు సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ భజన మండలి నడి కూడా మండలం గ్రామం నార్లాపూర్ వారు పాల్గొనడం జరిగింది శివరామకృష్ణ భజన మండలి అధ్యక్షుడు చే రాల శ్రీనివాస్ వడ్లూరి భాస్కర్ కందల అశోక్ శనిగరపు సాంబయ్య భోగి నాగరాజు బండ శ్రీనివాస్ బండ నాగరాజు కొత్తపెల్లి దేవేందర్ నిగ్గుల రమేష్ కొత్త పెల్లి ప్రశాంత్ గుర్రాల తిరుపతి గునుగంటి తిరుపతి ఓరుగంటి రవీందర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంతెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాగార్జున సాగర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్.



## డివిజన్ కేంద్రంలో ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 24, (మనసాక్షి గొంతుక) :భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు డివిజన్ కేంద్రంలోని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ఆవిష్కరణలు, ప్రజా సంక్షేమం కేటిఆర్ లక్ష్యాలని అన్నారు. ఆయన విజన్‌తోనే తెలంగాణ రాష్ట్రానికి ఐటీ, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలలో అనూహ్యమైన అభివృద్ధి వచ్చిందని తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ హోదా, పట్టణ అభివృద్ధికి భారీ నిధుల కేటాయింపు జరగడం అన్నీ కేటీఆర్ దూరదృష్టికి నిదర్శనమని కొనియాడారు. ఈకార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సేవెల్ల సంపత్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ప్రజా ప్రతినిధులు, మహిళా నేతలు, యువజన నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భద్రతకు సీసీ కంట్రోల్



కేశంపేట, జూలై 24 (మన సాక్షి గొంతుక):పాపిరెడ్డిగూడ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భద్రత పెంచేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి స్వయంగా ముందడుగు వేశారు. సోలార్ ఆధారిత ఈ కెమెరాలను గ్రామ యువకుల సాయంతో ఉపాధ్యాయులకు, సిబ్బందికి అందజేశారు.పాఠశాల ప్రధాన ద్వారం, తరగతి గదులు, ప్రాంగణంలో కెమెరాలు అమర్చారు. విద్యుత్ అంతరాయాల వల్ల పనిచేయలేకపోవడం లేకుండా ఉండేందుకు సోలార్ టెక్నాలజీ ఎంపిక చేసినట్లు తెలిపారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ,కెమెరాల వల్ల విద్యార్థుల క్రమశిక్షణ, హాజరు పర్యవేక్షణ మరింత మెరుగవుతోంది. ఈ టెక్నాలజీ పాఠశాలకు ఉపయుక్తంగా మారుతుంది.తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ స్థాయి వసతులు ఉండాలి. ఇది మన సమిష్టి బాధ్యత. భద్రత విషయంలో ఏమాత్రం తగ్గ ఉండకూడదు” అని అన్నారు.గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 25 జులై 2025



## స్థానిక సంస్థల ఎన్నికలపై యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం

మన సాక్షి గొంతుక కోరుట్ల జూలై 24 : కోరుట్ల పట్టణంలో గురువారం రోజున స్థానిక సంస్థల ఎన్నికలపై కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ ఆధ్వర్యంలో పట్టణ ,మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు... ఈ కార్యక్రమ%శీ%లో ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెంట ప్రణయ్ తేజ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ముందుండి అత్యధిక స్థానాలు కైవసం చేసుకునే దిశగా అడుగులు వేయాలని తెలిపారు.యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి కీలకమని, పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.రానున్న ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు పోటీ చేసే దిశగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో సంప్రదింపులు చేస్తామని తెలిపారు.ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు తమ కార్యక్రమాలను ఐవైసీ ఆప్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ నాయకులకి 20% సీట్లు కేటాయించే విధంగా కృషి చేస్తానని అన్నారు.కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సమీక్ష సమావేశం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామంలో జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ, కోరుట్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిలు కరిపెల్లి అజయ్, కాశిరెడ్డి వెంకటరెడ్డి , కోరుట్ల మండలం ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, ప్రధాన కార్యదర్శి కడకుట్ల నాగరాజ్, కోరుట్ల పట్టణ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి రిజ్వాన్ , యూత్ కాంగ్రెస్ నాయకులు రసత్ పాషా, సుమన్, అక్షయ్, జాగర్ల మహేష్, ఎం ఏ నజీబ్, రాజేష్ , తదితర నాయకులు పాల్గొన్నారు..

## వనమహోత్సవం కార్యక్రమం






మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలంహాలియా పురపాలక సంఘం100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వన మహోత్సవం కార్యక్రమమును స్థానిక ఐటిఐ కాలేజీలో మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ఎం. రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారాలని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది,పౌర సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలన్న సంకల్పంతో, హాలియా పురపాలక సంఘం ఈ విధంగా ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.




ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ముస్తాబాద్ మండలం తో పాటు అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ నేతలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు నాటి కేక్ కట్. కెసిఆర్ కిట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పోతుగల్ గ్రామం లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పుట్టినరోజు సందర్బంగా పోతుగల్ శ్రీ సీతారామచంద్ర స్వామి . శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి కేసీఆర్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌతమ్ రావు , మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ అక్కరాజు శ్రీనివాస్ , గ్రామ శాఖ అధ్యక్షులు బాల్ నర్సు , మాజీ ఎంపీటీసీ కిషన్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో ఘనంగా భువనేశ్వరి హెూమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి శంకర్పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడ గ్రామ శివారులో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి మహాకాళి శక్తి పీఠం ఆలయంలో అమావాస్య సందర్భంగా గురువారం భువనేశ్వరి హెూమం ఘనంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. చేవెళ్ల ప్రముఖ న్యాయవాది మహిపాల్ రెడ్డి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ మాధవరెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా కే.టీ.ఆర్. జన్మదిన వేడుకలు






జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం జూలై 24 మన సాక్షి గొంతుక (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించరు ఈ సందర్భంగా గొస్కుల జలంధర్ మాట్లాడుతూ రైతులు కోసం విద్యార్థుల,యువత కోసం కేటీఆర్ చేస్తున్న కృషిని కొనియాడారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుస్కుల జలంధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమాడ్లు, బొల్లం రమేష్,చెవుల రవీందర్, లింగారెడ్డి,కచ్చు కొమురయ్య, మారం రాజశేఖర్, బోయపోతు గంగాధర్, కలకోట సత్యం,తాండ్ర కిరణ్, ఆవారా చందు,భోజనపు శ్రీనివాస్, దావుల రాకేష్ కుమార్, కోమల జలేందర్,బిఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం -కప్పాటి పాండురంగా రెడ్డి



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరిశ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో.. గురువారం విలేఖరులకు అందజేసిన ఒక ప్రకటనలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ... ఈ నెల జూలై 25 నుంచి ఆగస్టు 10 వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ జరగనున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తోన్న వారికి, ఇటీవల తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన అనంతరం 7లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నట్టుగా ప్రకటించారన్న విషయ తెలిసిందేనని చాలా ఏళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుండటంతో దీనిపై జనాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కొత్త రేషన్కార్డుల మంజూరుతోపాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్త సభ్యులనూ జోడించారు. అటు కొత్త కార్డులు, ఇటు పాత కార్డుల్లో జోడింపుతో పేద కుటుంబాల సభ్యులు భారీ సంఖ్యలో రేషన్ పథకంలో లబ్ధిదారులవుతారని,రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని పాండురంగా రెడ్డి అన్నారు. కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన పేద కుటుంబాలు ఆరు గ్యారంటీల్లో భాగంగా అమలవుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కు వంట గ్యాస్ సిలిండర్ వర్తింపు వంటి అనేక సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూరనుంది అని పాండురంగా రెడ్డి అన్నారు.

## వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం గుర్రంపూడ్ మండలం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మాత్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ ఛాంబర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ ల వాల్ పోస్టర్స్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ మంత్రివర్యులు మందుల సామేల్ తుంగతుర్తి శాసన సభ్యులు కొండేటి మల్లయ్య టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుకలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది.నల్లగొండ జిల్లా, గుర్రంపూడ్ మండలం చేపూరు గ్రామంలో తలపెట్టిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల ఆవిష్కరణతేదీ 04-08-2025 సోమవారం సా 3:15 గం: నీ లకు మహెూత్సవానికి రావాలని ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విగ్రహాల కమిటీ చైర్మన్ మారపాక నరేందర్ మాదిగ, కొమ్ము సుదర్శన్ సింగిల్ విండో డైరెక్టర్ గుర్రంపోడు,గణేష్గౌరవ సలహాదారుడు బీపంగి యాదయ్య, కొండమిది వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజుబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదినం సందర్బంగా ముస్తాబాద్ మండల కేంద్రం లో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలిపి “గిఫ్ట్ ఏ స్మైల్” లో భాగంగా తల్లి బిడ్డలకు తెలంగాణ విగ్రహం దగ్గర లో కేసీఆర్ కిట్లను అందించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మహిళా నాయకురాళ్లు శుభాకాంక్షలు తెలిపారు

## ప్రజలు మెచ్చిన నాయకుడు కేటీఆర్.




మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ మంకల్ గ్రామంలో.. కేటీఆర్ జన్మదిన వేడుకలు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరిగింది లావణ్య జగన్ మాట్లాడుతూ... ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న నాయకుడు, బంగారు తెలంగాణ ఆశయ సాధనలో తనదైన ముద్ర వేసి తండ్రికి తగ్గ తనయుడిగా భవిష్యత్తు తెలంగాణకు రథసారథి అయిన కల్వకుంట్ల తారక రామారావుకి మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె కేటీఆర్ నాయకత్వ పటిమను, రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేటీఆర్ పాత్ర, ఆ తర్వాత రాష్ట్ర పునర్నిర్మాణంలో ఆయన చూపిన దక్షత అభినందనీయమని రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. యువతకు ఆదర్శప్రాయుడిగా, పరిపాలనలో వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్న కేటీఆర్ కు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.




## అనాధ వృద్ధాశ్రమంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...

మన సాక్షి గొంతుక/ తొర్రూర్ జూలై 24.తోరూర్ డివిజన్ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళపల్లి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ జన్మదిన సందర్భంగా గురువారం దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలో ఉన్నటువంటి అమ్మ ఒడి వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో ఘనంగా కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి,పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంగళపల్లి వినయ్ కుమార్ మాట్లాడుతూ.. మాజీ మంత్రివర్యులు కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు వృద్ధాశ్రమంలో జరపటం నాకు ఎంతో సంతోషాన్నిచ్చాయని ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు కేటీఆర్ కి మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ ,ధర్మారావు నాగయ్య,మహంకాళి మల్లేష్ , గుడెల్లి దయాకర్, తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి గురువారం తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర పట్టణంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు,రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి క్యాంపు కార్యాలయంలో ముఖ్య అనుచరుడు జవ్వాజి ఆనందరావు నాయకత్వంలో 1,57,500 రూపాయల 3 చెక్కులు పంపిణీమాజీ కేంద్ర మంత్రివర్యులు రేణుక చౌదరి సహకారంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు సిఫారసుతో చెక్కుల మంజూరు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు మరియు మిత్ర బృందం.ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోందని జవ్వాజి ఆనందరావు అన్నారు.రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయంలో రూ.1,57,500 విలువైన 3 చెక్కులను లబ్ధిదారులకు ఇల్లూరు కొండలు పెద్ద వెంకటేశ్వర్లు రూ 37,500,జిలుగుమాడు కోట ప్రియాంక రూ 60,000,వంగవీడు శ్రీహరి రూ 60,000లకు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మాజీ కేంద్ర మంత్రివర్యులు రేణుకా చౌదరి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు కృతజ్ఞతలు తెలిపినారు ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు,మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి,మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం,జల్లేపల్లి ప్రసాద్,భాద సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మహేశ్వరం మండలంలో బీజేపీ విస్తృత స్థాయి సమావేశం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బీజేపీ అధ్యక్షుడు టీ.యదేశ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విస్తృత స్థాయి సమావేశం మహేశ్వరం మండల కేంద్రంలో గురువారం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి పాపారావు,జిల్లా కన్వీనర్ అందెల శ్రీరాములు హాజరయ్యారు.జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ మాట్లాడుతూ,ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమర్పణతో పనిచేయాలి. ఎలాంటి రిజర్వేషన్ వచ్చినా అన్ని వర్గాల్లోనూ బీజేపీ బలోపేతం జరగాలి.సర్పంచ్‌లు,ఎంపీటీసీ,జడ్పీటీసీ,వార్డు మెంబర్లు అందరూ సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర ముఖ్యులు:మండల ఇంచార్జి బోసుపల్లి ప్రతాప్.కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వా పాపయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి.మండల ఎన్నికల కన్వీనర్ అనంతయ్య గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి అయిల్లా యాదయ్య గౌడ్,బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కుండే వెంకటేష్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్,దళిత మోర్చా రాష్ట్ర ప్రతినిధి మనోహర్,దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మంత్రి ముత్యం,గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ నాయక్,గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు పంతు నాయక్,కిసాన్ మోర్చా జిల్లా ప్రతినిధి యాదయ్య,నందిశ్వర్,మండలానికి చెందిన బీజేపీ మాజీ ప్రజా ప్రతినిధులు,బీజేవైఎం నాయకులు,బూత్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీకి లక్ష్మీకాటక్షం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ఆర్టీసీని మునిగిపోయే నావ అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా.. ప్రజాప్రభుత్వం లాభాల పట్టించిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి గారు డిసెంబర్ 9, 2023న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ఆడపడుచులకు కల్పించారని కేఎల్ఆర్ గుర్తు చేశారు.ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 నుంచి 97 శాతానికి ప్రతీ ఏరియాలో పెరగటం సంతోషమన్నారు కిచ్చెన్న.హైదరాబాద్ ను కాలుష్యరహిత నగరంగా మార్చేందుకు రవాణాశాఖ 2,800 ఎలక్ట్రిక్ బస్సులు కొనేందుకు కసరత్తు చేస్తున్నట్లు కేఎల్ఆర్ తెలిపారు.రోడ్లు మరమ్మతులు రూ.20వేల కోట్లతో చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల శ్రమ, కృషి వల్లే మహాలక్ష్మి స్కీమ్ ద్వారా ఆర్టీసీ లాభాల బాట పట్టిందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి సహా ఉద్యోగులకు కేఎల్ఆర్ శుభాకాంక్షలు చెప్పారు.



## నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారా?

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, జులై 24.మందమర్రి మున్సిపాలిటీ పరిధి ఊరు మందమర్రి, ఊర చెరువు ఆక్రమణకు గురై, అక్రమ కట్టడాలు వెలిశాయని వాటిని తొలగించి చెరువు భూమిని కాపాడాలని ఫిర్యాదులు అంది ఏడాది కావస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారా? అని మంచిర్యాల జిల్లా బిఎస్పి అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ.... నోటీసులు జారీ చేసినట్లయితే పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులను ప్రశ్నించారు.ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమా? లేక నాయకుల అండదండలతోనే చర్యలు తీసుకోలేదా అనే సందేహాలు కలుగుతున్నాయన్నారు. మందమర్రి ఊర చెరువులో అక్రమ నిర్మాణాలు తొలగించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మండల అధ్యక్షుడు ఎండి మతిన్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రహీం బాబా, పట్టణ నాయకులు సత్తారపు నారాయణ, షేక్ అలం తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులను పర్మెంటు చేయాలని చలో హైదరాబాద్

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్మికులను పర్మిట్ చేయాలని, ఈనెల 26 న చలో హైద్రాబాద్ సిడి ఎంఎ ఆఫీస్ ముందు ధర్నా ను విజయవంతం చెయ్యాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, దహన మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన హామీల అమలుకై 2 వ పి ఆర్ సి లోని కనీస వేతనాలు మినిమం బేసిక్ ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి కి మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బండారి యాదయ్య, కప్పాటి రాజు, సిహెచ్ వెంకటేష్, బి సమంత, స్వప్న, వై వినోద్, హెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లె బాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,

మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలం గురువారం రోజు ఆకెనపల్లి,ఎక్లస్పూర్,పొట్యాల, విస్సంపేట, మద్దిర్యాల గ్రామంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ గారు పల్లెబాట కార్యక్రమంచేపట్టడం జరిగినది. అనంతరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రముఖ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదరంగా స్వాగతం పలికిన అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు ప్రతి ఇంటికి తిరుగుతూ వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వారి బాగోగులను పరామర్శిస్తూ ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఇది ప్రజా ప్రభుత్వం అని ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నాకు తెలియజేయండని, సమస్యల సాధనకు నిరంతరం శ్రమిస్తానని నన్ను గెలిపించిన మీకు రుణపడి ఉన్నానని గ్రామంలో మౌలిక వసతుల రూపకల్పనకు శ్రీకారం చుట్టామని దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్.ప్రముఖ నాయకులు, అధ్యక్షులు, ఆయా విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది, ,ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





## మాట ఇచ్చాం... నిలబెట్టుకున్నాం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్నటువంటి లబ్ధిదారులకు నేడు లక్ష రూపాయలు మొదటి విడతగా.. లబ్ధిదారుల అకౌంట్లోకి పడడం జరిగింది.. లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ యొక్క కార్యక్రమంలో.... గ్రామ శాఖ అధ్యక్షులు.. ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు.గణపురం రాజు, గాజులపల్లి నరసింహ మాజీ వార్డు సభ్యులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్, కొత్తపల్లి సిద్దులు మాజీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి.. రామకృష్ణారెడ్డి.. మరియు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువకులు నాయకులు పాల్గొనడం జరిగింది



## తక్కళ్లపల్లి గ్రామాన్ని సందర్శించిన ఇబ్రహీంపట్నం ఏసిపి కేవీపీ రాజు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామంలో నేర నివారణపై ప్రజలకు, యువతకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఇబ్రహీంపట్నం ఏసిపి కేవీపీ రాజు, యాచారం సీఐ నందిశ్వర్ రెడ్డి గ్రామంలో నడుచుకుంటూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తక్కలపల్లి మాజీ సర్పంచ్ సంతోష, ఉప సర్పంచ్ పగడాల శ్రీశైలం, గోలి నరసింహ, ప్రజా ప్రతినిధులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముస్లింలపై ద్వేషం పెంచేలా పవన్ చిత్రం..

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 24 హైదరాబాద్ కల్పిత కథతో పవన్ కళ్యాణ్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ఆరోపించారు. ప్రచారంలో ఇది ఒక చారిత్రక ఘట్టంగా ఉన్నట్లు గొప్పలు చెప్పుకున్నారని కానీ అపోహలతో కూడిన ఊహా జనీత చిత్రం పవన్ కళ్యాణ్ చిత్రమని ముస్లిం వ్యతిరేక విద్వేషాలు పెంచేలా ఈ సినిమా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత మీపై ఉందని పరోక్షంగా పవన్ కళ్యాణ్ కి చురకలాంటించారు.



ఇది జాతీయ ఐక్యత సమగ్రతలకు తోడ్పడే విషయం కాదని ఈ చిత్రం కల్పిత కథ అని స్పష్టం చేయాలని ఆయన చిత్ర యూనిట్ కు డిమాండ్ చేశారు. గతములో అనేక చిత్రాలు చేశాడని మేము ఎప్పుడూ విమర్శలకు దిగలేదని అలాగే అనేక చరిత్రత్మక చిత్రాలు వచ్చాయని వాటిని కూడా ఎప్పుడు విమర్శించలేదని ఆయన అన్నారు. డబ్బు సంపాదన కోసం తీసే చిత్రంగా ఈ చిత్రం ఉందని ఆయన గాటుగ విమర్శించారు.



## కేటీ రామన్న జన్మదిన వేడుకలు ఘనంగా. ఆర్ డి ఎం

మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//రామగుండం పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంల సామాజిక సేవా కార్యక్రమం లో గిఫ్ట్ ఏ స్మైల్ భాగంగాస్థానిక ఏ పవర్ హౌస్ వద్దగల అంగన్వాడి బడిలోపిల్లల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేసి బిఆర్ఎస్ పార్టీ రామగుండం పట్టణ పక్షాన కేటీ రామన్న గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ యొక్క కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, నాయకులు శిరంశెట్టి శ్రీనివాస్,శివరాత్రి గంగాధర్,మాడిశెట్టి రవి, సారయ్య నాయక్, ధారంగుల కుమార్, ఆసాది వేణుగోపాల్, మడ్డి అన్వేష్, కత్తిరమల నర్సింగ్ మాచర్ల నరేష్, పార్నంది జస్వంత్, కాగితాల సాయికృష్ణ,కందుల మల్లేష్, పుల్లకొల్ల ప్రశాంత్, చాంద్ పాషా, అధిక సంఖ్యలో యువకులు, మహిళలు, తదితరులులి పాల్గొన్నారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...



మన సాక్షి గొంతుక /తోరూర్ జూలై 24. మాజీ మంత్రి వర్యులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసన సభ్యులు కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా తొర్రూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేసి, పాలకుర్తి నియోజకవర్గం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఇంచార్జ్ వేల్పుకుండా రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటి, సెయింట్ పాల్ స్కూల్ ఆవరణలో గల అనాధ ఆశ్రమంలో పిల్లలకు పండ్ల మరియు మిఠాయిల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్ తొర్రూర్ మండల మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, తొర్రూర్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, ఫ్యాక్స్ డైరెక్టర్స్ జనార్దన్ రాజు, ధరావత్ బాలు, మాజీ కో ఆప్షన్ ఎస్కె అంకుష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు శోభన్,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్, కాలు నాయక్, ధరావత్ జయసింగ్, రాయిశెట్టి వెంకన్న, పులి వెంకన్న, మయూరి వెంకన్న, లింగమూర్తి, రవీందర్ రెడ్డి, మెరుగు ప్రకాష్ ,మెరుగు రమేష్,శెట్టిపల్లి సోమయ్య, తూర్పాటి రవి, పేర్ల జంపా, తొర్రూర్ బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు, మహిళా నాయకులు కనకపుడి సుచరిత, మమత, సమ్మక్క, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 25 జులై 2025

## టి యు డబ్ల్యూ జే.ఐజేయు. జిల్లా కమిటీ సభ్యులుగా పప్పుల శ్రీనివాసరావు, కూరపాటి విజయ్ ఎంపిక






తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక న్యూస్ఖమ్మం జిల్లా వైరాలో. పట్టణం శబరి గార్డెన్ లో గురువారం జరిగిన టి యు డబ్ల్యూ ఐ జే యు జిల్లా నాలుగో మహాసభలు, నిర్వహించారు సభలో నూతన కార్యవర్గ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది, నూతన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షులుగా ఏనుగు వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా మైస పాపారావు, తో పాటు సుమారు 30 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకోగా తిరుమలాయపాలెం మండలం నుండి సీనియర్ పాత్రికేయులు పప్పుల శ్రీనివాసరావు, నాలుగోసారి కమిటీలకు తీసుకోవడం. జరిగింది, మరియు మొదటిసారి సీనియర్ పాత్రికేయులు కూరపాటి విజయని కూడా, కమిటీలోకి తీసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతరం పోరాడేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఐజేయు సంఘమేనని నాలుగవసారి జిల్లా కమిటీ సభ్యులుగా తీసుకున్నందుకు నూతన కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ, అనంతరం కమిటీలోకి తీసుకున్నందుకు. ఎంతో సంతోషకరమని, నూతన కమిటీ ఎలాంటి బాధ్యతల అప్పగించిన శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు, టీయూడబ్ల్యూజే ఐజేయులో నాలుగోసారి ఎంపిక చేసేందుకు కృషి చేసిన మండల పత్రిక విలేకరులకు ప్రత్యేక ధన్యవాదాలు నిరంతరం జర్నలిస్టుల సమస్యల కోసం జిల్లా కమిటీతో చర్చించి వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తానని పప్పుల శ్రీనివాస్ తెలిపారు,

## ఉపాధికి మార్గదర్శి ప్రజల ఆశయ నేత కేటీఆర్



షాద్‌నగర్, జూలై 25 (మన సాక్షి గొంతుక): ఉపాధి రంగానికి మార్గదర్శకుడిగా నిలిచిన మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని షాద్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ…ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. హైదరాబాద్‌ను ఐటీ నగరంగా తీర్చిదిద్దిన నాయకుడు కేటీఆర్. ఆయన నాయకత్వ లక్షణాలు, పనితీరు యువతకు ఆదర్శం కావాలి" అని కొనియాడారు.కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా షాద్‌నగర్ సర్కారు దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. జానంపేట భవానిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, సోలిపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు నటరాజ్, లక్ష్మణ్ నాయక్, వీరేశం, రవి యాదవ్, కడెంపెల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల వెంకటేష్ గౌడ్, మన్నె నారాయణ, లక్ష్మీనరసింహా రెడ్డి, జిల్లెల వెంకటరెడ్డి, ఎమ్మె సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అన్నా అంటే నేను ఉన్న అంటూ మంత్రి అడ్లూ లక్ష్మణ్ కుమార్...





జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం జూలై 24 మన సాక్షి గొంతుక ప్రతినిధి:( గంగాధర మధుసూదన్ )గొల్లపెల్లి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన వికలాంగుడు అత్తిని రాయమల్లు అన్న నాకు ఇల్లు లేదని సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను అడగగా వెంటనే స్పందించి వికలాంగుడు అత్తిన రాజమల్లుకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని అందజేసి అనంతరం ఆత్మకూరు గ్రామాన్ని సందర్శించారు. గొల్లపెల్లి మండల కేంద్రంలో స్మశాన వాటిక లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాలు తెలుసుకొని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ మండల ప్రత్యేక అధికారి తాసిల్దారు వరందన్ ఎంపీడీవో రాజిరెడ్డి ఏపీవో పంచాయతీ కార్యదర్శి రాజి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్,మార్కెట్ కమిటీ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, చిర్ర దిలీప్, తడగొండ విజయ్,గురుజల బుచ్చిరెడ్డి,నేరెళ్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## భట్టి అంటే బీఆర్ఎస్ నాయకులకు భయం.




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ నుండి ఇద్దరు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకువాడనికి సిద్ధంగా ఉన్నారని తెలిసి ఆగమేఘాలపై బోనకల్ గ్రామంలో సమావేశం పెట్టారు అంటే లింగాల కమల్ రాజు అభద్రతభావం అందరికీ అర్థం అవుతుంది.ఎవరు నంబర్ 1 స్థానంలో ఉన్నారు,ఎవరు ఉండాలి అనే విషయాన్ని అనేకసార్లు ప్రజలు తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి చోటే లేదని అన్నారు.భట్టి విక్రమార్క పైన అనేకసార్లు పోటీ చేసినా అసలు గుర్తింపు రావడము లేదని,భట్టి పేరు ప్రస్తావన లేకపోతే పార్టీలో కానీ రాజకీయంగా భవిష్యత్ ఉండదని తెలిసి పలు మార్లు రాజకీయ దురుద్దేశంతోనే ఆయన పైన సత్యదూర ఆరోపణలు చేసి పబ్బం గడుపుతున్న నాయకుడు కమల్ రాజు అని అన్నారు.ఇటీవల సర్వేలో కాంగ్రెస్ పాలనా బాగుంది,బెస్ట్ పెర్ఫార్మెన్స్ బాగా పనిచేస్తున్న నాయకుల్లో భట్టి గారు నంబర్ 1 స్థానంలో ఉన్నారని తెలిసి బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి క్యూ కడుతున్నారని.కమల్ రాజు బుజ్జగించినా,బ్రతిమిలాడినా ఆగడంలేదనే తీవ్ర ఒత్తిడిలో కమల్ రాజు మాట్లాడుతున్నారని అన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై ఆవు మృతి



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కి తగిలి షాక్ కొట్టడంతో ఆవు మృతి చెందిన సంఘటన జనగామ మండలం పెంబర్తి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.బాధిత రైతు తెలిపిన వివరాప్రకారం పెంబర్తిగ్రామానికి చెందిన రైతు ఎదునూరి బాల నర్సయ్య(తండ్రి రామచంద్రం)కి చెందినపశువులను ప్రతిరోజు లాగే మేత మేపడానికి తొలుకెళ్లగాగ్రామ సమీపంలోగల ఒక వ్యవసాయ పొలం వద్దఎలాంటి కంచె లేకుండా ప్రమాదకరంగా ఉన్నట్రాన్స్ఫార్మర్ కు తగిలి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కుగురై అక్కడికి అక్కడే మృత్యువాత పడిందని అన్నారు.మృతి చెందిన చూడి ఆవు విలువ సుమారు 95 వేల రూపాయలువిలువ ఉంటుందని అంచనా వేశారు.ఉన్నతాదికారులుప్రజాప్రతినిదులు స్పందించి ప్రభుత్వ పరంగా తమనుఆదుకోవాలని రైతు బాల నర్సయ్య కోరారు.ప్రమాదానికి గురైన ట్రాన్స్ఫార్మర్ దగర ఎలాంటి రక్షణలేకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని రైతు తెలిపారు.ఇప్పటికైనా విద్యుత్అధికారులు స్పందించి కంచె లేని ట్రాన్స్ఫార్మర్ల చుట్టూరక్షణగా కంచెలు ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు,ప్రజలు కోరుతున్నారు.

## కృష్ణమాచార్య సిద్ధాంతి కి "జ్యోతిష్య గణకాచార్య" బిరుదు ప్రధానం




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ జూలై 24 : శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి, యాదాద్రి దేవస్థానం ల ఆస్థాన సిద్ధాంతి జనగామ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రధాన అర్చకులు శ్రీమాన్ తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి కి "జ్యోతిష్య గణకాచార్య" బిరుదు ప్రదానం చేసి పరాశరా అకాడమీ ఆఫ్ ఆస్ట్రాలోజికల్ సైన్స్, హైదరాబాద్ సంస్థ వారు సన్మానించారు.అకాడమీ నిర్వాహకులు డా.నాగులపల్లి మహేశ్ చందర్ భరద్వాజ్ రచించిన "సనాతనధర్మం – జ్యోతిష్యం" 23 వ పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా జనగామ సిద్ధాంతి కి బిరుదు ప్రదానం చేశారు..జనగామ సిద్ధాంతి సంపత్కుమార కృష్ణమాచార్య కు జ్యోతిష్య గణకాచార్య బిరుదు ప్రదానం జరగడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ చిన్న జీయర్ స్వామి శుభాశీస్సులు,దేవాలయాల ప్రతినిధులు,అభిమానులు శ్రేయోభిలాషులు బంధు మిత్రులు అనేక మంది సందేశాల ద్వారా, ప్రత్యక్షంగా కలిసి అభినందనలు తెలుపుతూ సన్మానాలు చేస్తున్న కార్యక్రమం కొనసాగుతున్నది.తనను గుర్తించి బిరుదు ప్రదానం చేసిన పరాశరా అకాడమీ ఆఫ్ ఆస్ట్రోలాజికల్ సైన్స్ హైదరాబాద్ సంస్థ నిర్వాహకులకు సిద్ధాంతి కృతజ్ఞతలు తెలిపారు.



## వర్షాకాలం.. అప్రమత్తంగా ఉండాలి

## – ఇంచార్జి ఎంపీడీవో కిష్టయ్య

కేశంపేట, జూలై 24 (మన సాక్షి గొంతుక):వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి ఎంపీడీవో కిష్టయ్య సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తహసీల్దార్ ఆజం ఆలీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ…వర్షాకాలంలో తడవడం, నీరు నిలిచే పరిస్థితుల్లో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందుకే ప్రతి గ్రామంలో పాత ఇళ్లు గుర్తించి ప్రత్యేక జాబితా రూపొందించాలి. చెరువులు, కుంటల వద్ద ప్రమాద నివారణ చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేయాలి" అని తెలిపారు.అదే విధంగా,రోడ్లు తెగిపోయిన సందర్భాల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని,మంచినీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రజల్లో అనారోగ్యంపై అవగాహన కల్పించేందుకు వైద్యశాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రత్యేకంగా వైద్య అధికారులుప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తూ,వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. గ్రామాల్లో జాగ్రత్త చర్యలపై ప్రచారం చేయండి," అని చెప్పారు.ఈ సమీక్షలో విద్యుత్ శాఖ, %=ఔా% ఏఈ, ఏఎస్ఐ, మండల ప్రాథమిక ఆరోగ్యాధికారి డా. నికిత, విద్యాధికారి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: పులిమడుగు, జూలై 24. మంచిర్యాల జిల్లాలోని పులిమడుగు గ్రామంలో మాజీ సర్పంచ్ బుక్యాదేవి ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. బుక్యాదేవి మాట్లాడుతూ… లంబాడీల ఆచారం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తీజ్ పండుగ జరుపుకుంటారని అన్నారు. పెళ్ళికాని ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు ఉపవాసం ఉంటూ బొంగు బుట్టలలో గోధుమ,శనగ రెండు కలిపిన గింజలను మట్టిలో వేసి మొలకలు బుట్టలో వేసి భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షతో ఉండి తొమ్మిది రోజులు కొలుస్తారు. మొలకలు వచ్చిన తర్వాత బంజారా ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి దగ్గర భోగ్ బండార్ నిర్వహించి, ఆడపడుచులకు మంచి గుణగణాలు కలిగిన వరుడు కోసం ఈ తీజ్ పండుగ జరుపుకుంటారని అన్నారు. కుటుంబ సభ్యులకు, ఊరి ప్రజలకు ఎలాంటి కీడు జరగకుండా ఉండాలని వేడుకుంటూ వరి మొలకలను ఊరి చివరలో గల చెరువులో నిమజ్జనం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య రాజ్ నాయక్, మోహన్, అజ్మీరా వాసు, లాక్, జైత్రామ్, కారోబార్ రవి, భుఖ్య భీమా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వంలో పదవులు అనుభవించారు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల ముఖ్య నాయకుల సమావేశంలో లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూఎవడు ఎన్ని కుయుక్తులు పన్నిన బిఆర్ఎస్ పార్టీని మధిర నియోజకవర్గంలో ఏమి చేయలేరు.ఓడిపోతామనే భయంతో భట్టి విక్రమార్క నీచ రాజకీయలు చేస్తున్నాడు.భట్టి ఇటీవల మధిర నియోజకవర్గ సర్వే రిపోర్ట్ చూసి కంగుతిన్నాడు.పోటాపోటీగా ఉంది అంటూ రిపోర్ట్ చూసి భట్టి కలవర పడుతున్నాడు.కొంత మంది సిగ్గులేని వాళ్ళు సిపిఎం పార్టీని కూడా విమర్శిస్తున్నారు.గత స్థానిక సంస్థ ఎన్నికల్లో బోనకల్ మండలంలో సిపిఎం పార్టీని వాడుకొని గెలిచి,నేడు అదే పార్టీని కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ తీరు ఎలా ఉంది అంటే ఓడ ఎక్కిన దాకా ఓడ మల్లయ్య,ఓడ దిగిన తరువాత బోడ మల్లయ్య లాగా ఉంది.అధికారాన్ని,పోలీసులను అడ్డంపెట్టుకొని కాంగ్రెసులోకి చేరాలని మా నాయకులను ఒత్తిడి చేస్తున్నారు.గతంలో ఎన్నడు బిఆర్ఎస్ ప్రభుత్వం అలా చేయలేదు.కాంగ్రెస్ పార్టీలోకి చేరితే బిల్లులు ఇస్తాం,వర్కులు ఇస్తాం అంటూ మాయమాటలు చెపుతూ బిఆర్ఎస్ నాయకులను బెదిరిస్తున్నారు.ఆయాచితంగా,అప్పనంగా మధిర నియోజకవర్గంలో,ఖమ్మం జిల్లాలో చాలా మందికి పదవులు వచ్చినాయి.పోరాటాలు చేయకపోయినా,ఉద్యమాలు చేయకపోయిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదవులు అనుభవించారు.పదవులు అనుభవించి,పార్టీ నేడు కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉండాల్సిన అవసరం లేదా అని,మధిర నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం కనపడుతుంది అని,ఎవడు ఎన్ని చేసిన బోనకల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీనే నెంబర్ 1 అని,420 హామీలతో ప్రజలను మోసం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,భట్టి కమిషన్ల సంగతి రాష్ట్రం మొత్తం కోడై కూస్తుంది.అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్గా కాంగ్రెస్ పార్టీ.ఇదే మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేసిన ఘనత కూడా భట్టి విక్రమార్కదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, డి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బానోత్ కొండ, జిల్లా నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, బందం నాగేశ్వరరావు, పారా ప్రసాద్,నారాయణ, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.